తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
09 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :





## నేడే నోటిఫికేషన్

- నేడు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ
- నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సర్వం సిద్ధం
- జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ సురభి

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8, జనంసాక్షి**

గురువారం ఉదయం 10.30 నుండి స్థానిక సంస్థల నోటిఫికేషన్ జారి చేసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.బుధవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మిగతా2లో



నామినేషన్ల ప్రక్రియలో నిష్పక్షపాతంగా

## వ్యవహరించాలి

- నామినేషన్లకు 9న ఉదయం 10 గంటల కల్లా నోటిఫికేషన్ పబ్లిష్
- రిటర్నింగ్ అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8, జనంసాక్షి**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి దశ ఎన్నికల నామినేషన్లకు 9వ తేదీన ఉదయం 10 గంటలకల్లా నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎంపీటీసీ జడ్పిటిసి మొదటి దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పై మిగతా2లో

ఉన్నత లక్ష్యాల కోసం

## కృషి చేయాలి



3

ఏటిసిలో శిక్షణతో విద్యార్థుల

## భవిష్యతుకు బాట



3

## కాంగ్రెస్ టు బిఆర్ఎస్


- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు
- గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి చేరికలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తాం
- కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎక్కడ
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్







**సంగారెడ్డి ప్రతినిధి, కొండాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి)**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సంగా రెడ్డి జిల్లా మల్కాపూర్ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ శివలీల అనుచరులతో మిగతా2లో




ఎన్నికల నగారా



## మోగించిన నిరంజనుడు

- బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం ఖాయం
- వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8, జనంసాక్షి**

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో, ప్రజలకు బాకిపడ్డ రూపాయలను చెల్లించాలని, స్థానిక సంస్థల ఎన్నికల నగరాను రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మోగించారు. బుధవారం నాడు మిగతా2లో



## అఖండ జ్యోతుల ఊరేగింపు



3

## కడతేర్చిన భార్య భర్తను

- తాగి వేదిస్తున్నాడని భర్తను తమ్ముళ్లతో కలిసి హత్య చేసిన భార్య
- వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు
- హత్య కేసును చేదించిన రేవల్లి పోలీసులు
- 5 గురు నిందితులు అరెస్టు రిమాండ్ కు తరలింపు
- వివరాలను వెల్లడించిన వనపర్తి డిఎస్పీ

- భార్య హత్య కేసు ఛేదింపు
- నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- డీఎస్పీ నల్లపు లింగయ్య వెల్లడి

4

# నేడు.. నోటిఫికేషన్ జారీ

**(మొదటి పేజీ తరువాయి)** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 9న ఉదయం రాష్ట్రంలో మొదటి విడత నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఆర్.ఓ కేంద్రాల్లో ఎన్నికల నోటీస్ విడుదల చేసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.జిల్లా ఎన్నికల అథారిటీ , జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలు పకడ్బందీగా చేపట్టడం జరిగిందన్నారు.గురువారం ఉదయం జిల్లాలో మొదటి విడతలో నిర్వహించాల్సిన 8 జడ్పీటీసీ, 71 ఎంపీటీసీ స్థానాలకు ఉదయం 10.00 కు నోటిఫికేషన్ విడుదల చేసి అక్టోబర్ 9 నుండి 11వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 నుండి 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందన్నారు.నామినేషన్ల స్వీకరణకు జడ్పీటీసీకి 8 ఆర్.ఓ నామినేషన్ కేంద్రాలు మండల అభివృద్ధి కార్యాలయాల్లో, ఏపీటీసీకి 21 కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎఫ్.ఎస్.టి. , సర్వైలియన్ స్టాటిస్టిక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, డీఆర్డీఒ పి.డి ఉమాదేవి , డి.పి. ఒ రఘునాథ్ రెడ్డి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 9 నుండి నామినేషన్ల ప్రక్రియ

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 8 జనంసాక్షి :** అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానున్న స్థానిక సంస్థల నామినేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి నామినేషన్ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. గురువారం ఉదయం నుండి వనపర్తి జిల్లాలోని 8 మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.నామినేషన్ ఫారం స్వీకరణ ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది, ఫారంలో పూరించాల్సిన అంశాలు ఏమిటి, రిటర్నింగ్ అధికారి హాలులో నామినేషన్ వేసేందుకు ఎంతమందిని అనుమతించాలి, పరిశీలించాల్సిన అంశాలు ఏమిటి అనే విషయాలను మరోసారి అవగాహన కల్పించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నగారా మోగించిన నిరంజనుడు




**(మొదటి పేజీ తరువాయి)**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 20వ వార్డు ఆంజనేయస్వామి ఆలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన, బాకీలను ప్రజల ముందుకు తీసుకువెళ్లేందుకు బాకీ కార్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అమలుకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు , ఆ మొత్తం చెల్లించాలని, అందులో భాగంగానే ఈ భాకి కార్డును ప్రజల వద్దకు తీసుకు వెళ్తున్నామని చెప్పారు. అమలుకాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారని, విమర్శించారు. మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000,రైతు భరోసా ద్వారా 76000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు,వృద్ధుల ఫించన్ల ద్వారా 44000, వికలాంగుల ఫించన్ల ద్వారా 44000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని, ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు.ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్,బిఅరెస్ పార్టీ కి అండగా నిలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ వనపర్తి పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి టిఆర్ఎస్ నాయకులు సుగూర్ మురళి సాగర్,ఫ్యాటా తిరుపతయ్య యాదవ్, బొండుపల్లి సతీష్ కుమార్,సుగూర్ మౌలాలి యాదవ్, మహిళలు,ప్రజాప్రతినిధులు, యువకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో..

**(మొదటి పేజీ తరువాయి)**



కలసి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటామని దిమా వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికార మదంతో కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తామని, పార్టీ మారే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిరని ఏం మొహం పెట్టుకొని స్థానిక సంస్థల్లో ఓట్లు అడుగుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను, కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని కార్యకర్తలు, నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారని, రాష్ట్రం మొత్తం మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. మొదటి కేబినేట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారని, ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి, ఈ రోజుకు ఒక్కో మహిళకు దాదాపు రూ.55,000 బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన 8 లక్షల మంది ఆడబిడ్డలకు 8 లక్షల తులాల బంగారం బాకీ ఉన్నారని ఇది నయవంచన కాదా అని ప్రశ్నించారు. విద్యార్థినులకు స్కూటీలు, యువతకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఆటో అన్నలకు రూ.24,000.. అన్నీ బాకీలే. గృహజ్యోతి పథకం కూడా సరిగా అమలు కావడం లేదని, ఈ మోసాలన్నింటినీ ప్రజల ముందు ఎండగడతాం ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, రాష్ట్ర నాయకులు ఎం.ఏ ముఖీమ్, డా.శ్రీహరి, పాండు రంగం, మండల పార్టీ అధ్యక్షులు విటల్, శ్రీధర్ రెడ్డి, రాందాస్,కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మల్ల గౌడ్, రుక్మోదిన్, ప్రేమానందం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### నామినేషన్ల ప్రక్రియలో..

# నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి దశ ఎన్నికల నామినేషన్లకు గురువారం ఉదయం 10 గంటలకల్లా నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలని ఆర్వోలకు ఆదేశించారు. అభ్యర్థులు నామినేషన్లను వేసినప్పుడు వారి నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలిం చాలని సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరి కంటే ఎక్కువ రిటర్నింగ్ అధికారి గదిలోకి రావడానికి అనుమతించవద్దని సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు నిర్దేశించిన పత్రాలు తీసుకురాకపోతే వారి నామినేషన్ తిరస్కరించకుండా వారికి గడువుతో కూడిన నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి రిటర్నింగ్ అధికారి వద్ద తమ ప్రాదేశిక నియోజకవర్గం యొక్క ఎలక్ట్రోరల్ రోల్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను జాగ్రత్తగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ కేంద్రాల్లో ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు ప్రకారమే నామినేషన్ల ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మొదటి విడత నామినేషన్లు స్వీకరించే ఆర్ఓసి కేంద్రాలు

గురువారం ఉదయం మొదటి విడత ఎంపీటీసీ జడ్పిటిసి లకు నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాటుచేసిన ఆర్. ఒ కేంద్రాలు,

మొదటి విడతలు 8 జడ్పిటిసిలు 71 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ నిర్వహించడం జరుగుతుంది.

ఘనపూర్ మండల జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గాను ఘనపూర్ గ్రామపంచాయతీ, సోలిపూర్, మామిడిమడ గ్రామపంచాయతీలో నామినేషన్లు స్వీకరించబడును.

గోపాల్పేట జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించబడును.

బుద్ధారం గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయం, ఎదుల గ్రామపంచాయతీలో గోపాల్పేట మండలానికి సంబంధించిన 9 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించబడును.



పెబ్బేరు మండలానికి సంబంధించిన జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ స్వీకరించబడును. ఎంపీటీసీ స్థానాలకు రంగాపూర్, తోమాలపల్లి గ్రామపంచాయతీలో 9 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించబడు ను.

పెద్దమందడి మండల జడ్పీటీసీ స్థానానికి మండల అభివృద్ధి కార్యాలయంలో, 11 ఎంపీటీసీ స్థానాలకు వెల్టూర్, పామిరెడ్డిపల్లి, పెద్దమందడి ఐకెపి మీటింగ్ హాల్లో నామినేషన్ల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

రేవల్లి జెడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో, మండలంలోని 5 ఎంపిటిసి స్థానాలకు తలపనూర్, రేవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగును.

శ్రీరంగాపూర్ జెడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేయగా మండలంలోని 6 ఎంపీటీసీ స్థానాలకు శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం, రంగనాయక స్వామి దేవాలయం కామన్ హాల్లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

వనపర్తి మండలానికి సంబంధించి జెడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు గాను చిట్యాల, పెద్దగూడెం, చందాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఏదుల మండలానికి సంబంధించి జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేసి 8 ఎంపీటీసీ స్థానాలకు గాను ఎదుల ఎంపీడీవో కార్యాలయము, సింగయపల్లి గ్రామపంచాయతీలో నామినేషన్ స్వీకరించడం జరుగును.

# ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 8 (జనంసాక్షి)** విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని ఐటిఐ సమీపంలో ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ )ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీ సెంటర్లో కొన సాగుతున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. నేటి కాలంలో సాంకేతిక నైపుణ్యం కలిగినవారి కే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఏటీసీ లో అమలవుతున్న కోర్సులు, అధునాతన మిషనరీలు, అభివృద్ధి పనులపై వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ తో పాటు ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఏటిసిలో శిక్షణతో విద్యార్థుల

# భవిష్యతుకు బాట

### విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్స్‌తో పాటు అత్యాధునిక సాంకేతిక శిక్షణ నందించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 08(జనం సాక్షి ):**
ఏ..టి.సి.లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని,విద్యార్థులకుథియరీ, ప్రాక్టికల్ క్లాసులు ఆధునిక యంత్రాలతో సమగ్రంగా నిర్వహించాలని, విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ప్రభుత్వ ఐ.టి.ఐ. (బాలుర) మరియు (బాలికల) ఆవరణలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి బుధవారం సందర్శించారు. ఏ.టి.సి లో ఆధునిక సాంకేతిక శిక్షణ కోర్సుల గురించి కలెక్టర్ కు ప్రిన్సిపాల్ వివరించారు. ప్రిన్సిపల్స్, బోధనా సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. ఏ.టి.సి లో అందిస్తున్న కోర్సులు దేశీయంగా మాత్రమే కాకుండా విదేశాలలో కూడా అత్యుత్తమ ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులని, అందువల్ల విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు అందించడం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని బాదం రామస్వామి సరోజా దేవి మున్సిపాలిటీ గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియం, మున్సిపాలిటీలో కళా భారతి, భవనాలను కలెక్టర్ పరిశీలించారు. బాదం రామస్వామి , సరోజా దేవి మున్సిపాలిటీ గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియం ను పరిశీలించి కావలసిన రిపేర్‌ల గురించి తెలుసుకుని సూచనలు చేశారు. కళా భారతి నిర్మాణం ను పరిశీలించి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమాల్లో బాలుర ఐ.టి.ఐ ప్రిన్సిపల్ బి. శాంతయ్య, బాలికల ఐ.టి.ఐ ప్రిన్సిపల్ ఎస్. గోపాల్ నాయక్, ఐ.టి.ఐ / ఏ.టి.సి బోధనా సిబ్బంది పాల్గొన్నారు.



### చెరువులో మునిగిన

# 40ఎకరాల వరి చెను

### చెరువు కుంటలుగా మారిన పట్టా భూములు

### పంటలు మునిగి రైతులకు తీవ్ర నష్టం



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 08 : చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో సిద్దిరాం భద్రయ్య అనే రైతుకు చెందిన 822, 823, 824,825, 826 సర్వే నెంబర్లతో పాటు మిగతా రైతులకు చెందిన పట్టా భూములు దాదాపు 40ఎకరాలు వరి పంట వేసి రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వర్షాకాలంలో వేసిన వరి పంట పూర్తికాకముందే వర్షలతోపాటు పైపు లైన్,నీటి కాలువల ద్వారా గ్రామంలోని మీదునమ్మ ఏనె చెరువు నిపండంతో పట్టా రైతులకు సంబంధించిన భూములో వేసిన వరి చేను పూర్తిగా నిండా మునిగి చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయమై చేర్యాల మండల సిపిఐ నాయకులు బుధవారం తహసిల్దార్ దిలీప్ నాయక్ ని కలసి వినతిపత్రం అందజేసి రైతు కుటుంబాలకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు గూడెపు సుదర్శన్, సిద్ధిరాం భద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతుల ఊరేగింపు



**నారాయణపేట అక్టోబర్ 8 (జనం సాక్షి):**
బాపునగర్ తోగట వీర క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అఖండ జ్యోతుల ఊరేగింపు పురవీదుల మీదుగా ఖడ్గవిన్యాసలతో నందికొలు ఆటలతో భజన పాటలతో బాపునగర్ చౌడేశ్వరి మాత దేవాలయం వరకు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారికి మహా అభిషేకం పుష్పాలంకరణ ప్రత్యేక పూజలతోపాటు మహమంగళ హారతి తీర్థప్రసాద వితరణ చేశారు భక్తులు తోట వీర క్షత్రియ సేవాసంఘం,సభ్యులు ఆలయాకమిటి సభ్యులు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## జహీరాబాద్ ఎంపీకి ఘన సన్మానం



**సంగారెడ్డి, అక్టోబర్ 8( జనం సాక్షి) :** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి శాలువాతో సత్కరించి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు సెక్రెటరీ అంతప్ప గూడెం శివకుమార్, పట్లోళ్ల అశోక్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజి, శివకుమార్, సిహెచ్ ఈశ్వరయ్య, సిహెచ్ వీరన్న, కె మడియప్పా, వీరన్న, దొగూరి నాగన్న, పట్లోళ్ల శేఖర్, బాయికాడ సంగమేశ్వర్, బాయికాడ వీరన్న, జి. బస్వరాజ్, సందీప్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



రాజాపూర్, అక్టోబర్ 8(జనంసాక్షి) : మండల పరిధిలోని సింగమ్మగూడ గ్రామపంచాయతీ కి చెందిన రాంజీ నాయక్ కూతురు వివాహానికి తాండాకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు నరేష్ (500) తనవంతు సాయంగా రూ. 10000వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాంది నర్సింహా నాయక్, రంజిత్,వెంకట్, బాలు, తిరుపతి, బాబు,శ్రీను, రఘు,గోపాల్ తదిరులు పాల్గొనడం జరిగింది.

**సాయం అందించిన అభిమన్యు రెడ్డి**

రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామపంచాయతీకి చెందిన సభావత్ రాంజి నాయక్ కూతురు అపర్ణ వివాహానికి 10,000/- రూపాయల



ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాంది నరసింహ నాయక్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రంజిత్ నాయక్, నరేష్ నాయక్, వాల్య నాయక్, రఘు నాయక్, బాల్కోటి నాయక్, తిరుపతి నాయక్, శ్రీను, రామ్ చందర్, గోపాల్, రామ్లు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భాగవత ప్రవచనాలు



మల్దకల్ అక్టోబర్ 8 (జనంసాక్షి) ప్రముఖ పుణ్యక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఈనెల 8 నుండి 14 వరకు భాగవత ప్రవచనాలు పురాణ ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పరమాల సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచనకర్త రాయచూర్ బజ్జి జయ తీర్థ చారి భాగవత ప్రవచనాలను పురాణ ప్రవచనాలను దేవాలయ ఆవరణలోని శ్రీ శేషదాసుల మండపంలో చదివి వినిపించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ వారం రోజులపాటు భాగవత సప్తహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం కలశస్థాపన పుణ్యావాచనం శ్రీ రాముల వారి పూజ తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉదయం 11:30 సాయంత్రం 6 గంటలకు భాగవత పురాణ ప్రవచనాలు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి,శేషదాస వంశీయులు ధీరేంద్ర దాస్, పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి,రమేష్, రవి,వెంకోబారావు,అశోక్ చంద్రశేఖరరావు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షీ రిపోర్టర్ ను పరామర్శించిన దుష్యంత్ రెడ్డి



రాజాపూర్, అక్టోబర్ 8(జనంసాక్షి) : రాజాపూర్ మండల సాక్షీ రిపోర్టర్ గణేష్ గౌడ్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జనంపల్లి దుష్యంత్ రెడ్డి బుధవారం రోజు గణేష్ గౌడ్ ను పరామర్శించారు. అతని వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### 108 ఉద్యోగులకు ఉచిత సేవలపై

## అవగాహన సదస్సు

ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్

నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): జిల్లా కేంద్రంలోని



డిఎంహెచ్ఓ కార్యాలయంలో బుధవారం వివిధ మండల కేంద్రాల్లో 108,102 అమ్మఒడి అంబులెన్స్ లో పనిచేస్తున్న పైలెట్లకు,ఎమర్జెన్సీ టెక్నీషియన్లకు జిల్లా ప్రజలకు అందుతున్న సేవలు గురించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రజలు అంబులెన్స్ కు కాల్ చేయంగానే తక్షణమే సంఘటన స్థలాలకు బయలుదేరాలని, మరియు అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాద బాధితులకు, గర్భిణీ స్త్రీలకు,పాముకాటు బాధితులకు, మరి ఏ ఇతర వైద్య సహాయం కావాలన్నా వారికి ప్రథమ చికిత్స చేస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు, జిల్లా ప్రజలు ఉచిత 108 వాహనాలను వైద్య అత్యవసర సహాయం అవసరం ఉన్న 102 మరియు108 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఉచిత వాహనాలు వాడుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు

### ఈ జెండాకు ఎన్నికల నిబంధనలు వర్తించవా?



మల్దకల్ అక్టోబర్ 8 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ఒక పార్టీకి చెందిన జెండా రేపరెపలాడుతుంది. ఎన్నికల నియమ ప్రవర్తన గత నెల 29న ఎన్నికల కోడు అమలులోకి రావడంతో అధికారులకు జెండా కనిపించలేదా.. మర్చిపోయారా అని పలువురు చర్చించుకుంటున్నారు.చాలా గ్రామాలు ఇంకా గోడరాతలు కనిపిస్తూనే ఉన్నాయి, కానీ అధికారయంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది.

# ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితిమించరాదు

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 8(జనం సాక్షి):

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్ని కల కమిషనర్ నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయరాదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. రెండో సాదారణ ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన వ్యయం ప్రకారమే ఆయా అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయితే ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి లక్షా 50 వేలు, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 2లక్షల 50 వేలు (5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలో) అంతలోపు జనాభా ఉన్న పంచాయతీలలో లక్షా 50 వేలు మాత్రమే అని, దీనిని అనుసరించి ఆయా గ్రామ



పంచాయతీలలో వార్డు అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 30 నుంచి 50 వేలు ఉంటుందని ఆమె వెల్లడించారు. కాగా నామినేషన్ వేసిన రోజు నుంచి ఓట్ల లెక్కింపు చివరి రోజు వరకు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిగణలోకి వస్తుందన్నారు. ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేసిన అభ్యర్థి ఒకవేళ గెలిచినా డిస్ క్వాలిఫై అవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్నింటిపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కూడిన అధికారుల బృందం తగు నిర్ణయం తీసుకుంటుంది అని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కడతేర్చిన భార్య

**రేవల్లి, అక్టోబర్ 08 (జనంసాక్షి)**

భర్త వేధింపులు తాళలేక తమ్ములతో కలిసి పథకం ప్రకారం భర్తను హత్య చేసిన ఘటనను రేవల్లి మండల పోలీసులు విజయవంతంగా చేదించారు. తాగుబోతుగా మారి నిత్యం వేదింపులకు పాల్పడటంతో బాధను భరించలేక భార్యే హత్యకు పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండల చెన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. పానగల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గడ్డం నర్సింహ తండ్రి నారాయణ, వయస్సు: 35 సంవత్సరాలు, కులం: ఎస్సీ - మాదిగ, వృత్తి ప్లంబర్, తేది: 03.10.2025 రోజు రాత్రి సుమారు 10 గంటల సమయంలో చెన్నారం గ్రామంలో గడ్డం నరసింహ ను చెన్నారం గ్రామానికి పిలిచి, మందు తాగించి నరసింహ కళ్ళలో కారం పొడి చల్లి చీపురుకట్టతో వ్యాయామానికి ఉపోయోగించు డంబుల్ తో తలపై, వీపుపై, చేతులతో, కాళ్ళతో తొక్కి లేవకుండా అనగబట్టి నరసింహ ఒంటి పైన ఇష్టం వచ్చినట్లుగా పిడిగుద్దులు గుద్ది చంపినారు.గత కొన్ని నెలలుగా నరసింహ త్రాగుడుకు అలవాటు పడి ఏ పనికి వెళ్ళకుండా ఇంటిదగ్గరే ఉంటూ తన భార్య శివలీల సంపాదిస్తున్న డబ్బులను తాగడానికి ఇవ్వమని వేధించేవాడు. ఇదే విషయం మీద ఆమె అమ్మా, ముగ్గురు తమ్ముళ్ళు ఎన్నిసార్లు నచ్చ చెప్పడానికి ప్రయత్నించినా, అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. అదేవిధంగా ఇప్పటికి సుమారు 20 రోజుల క్రితం, వనపర్తి చందన బ్రదర్స్ లో సేల్స్ వుమన్ గా పనిచేస్తున్న అతని భార్య డ్యూటీ నుంచి రాత్రికి తన ఇంటికి వెళ్ళగా నరసింహ శివలీల ను మందు త్రాగటానికి డబ్బులు అడగగా ఆమె ఇవ్వకపోవటంతో, ఆమె ఆధార్ కార్డు, చందన బ్రదర్స్ షాప్ వారు జారీచేసిన గుర్తింపు కార్డులు లాగేసుకొని ఇంట్లోకి రానివ్వకుండా బయటకు వెళ్ళగొట్టగా, ఆ రోజు రాత్రి ఆమె ఇంటి బయటనే పడుకొని, మరుసటిరోజు ఉదయం ఆమె తమ్ముడు లోకేష్ అన్నారం గ్రామానికి వెళ్లి అతని భార్య శివలీల ను ఆమె కూతురు దీప్తిలను తన బైక్ పై ఎక్కించుకొని చెన్నారానికి గ్రామానికి తీసుకువచ్చినాడు. అప్పటి నుంచి




శివలీల చెన్నారం గ్రామంలోనే ఉంటుంది. దసరా పండుగ కోసమని ఆమె అన్న శశికిరణ్, తమ్ముళ్ళు గంగాధర్, లోకేష్ లు హైదరాబాద్ నుంచి రాగా, శివలీల తన భర్త వేదించే విషయాలు వారితో చెప్పగా, దానికి వారందరూ కలిసి ఇంటికి పిలిచి చంపాలని పథకం వేసుకొని, వారి పథకం లో భాగంగా గడ్డం నరసింహ తండ్రి నారాయణను వారి ఇంటికి పిలిచి చంపేటప్పుడు అతని అరుపులు బయటకు వినపడకుండా, అతని అత్తా పెంటమ్మ ఇంటి బయట స్పీకర్ బాక్స్ లతో భజన పాటలు పెద్దగా పెట్టి, ఇంటిలోకి ఎవరు రాకుండా కాపలాగా ఉండగా, మిగితా వారు అతనితో గొడవ పెట్టుకొని అతని భర్య శివలీల కళ్ళలో కారం పొడి చల్లి చీపురు కట్టతో, శశికిరణ్ కట్టతో తలపై వీపుపై, గంగాధర్ డంబెల్ తో ఎదలపై వీపులపై గుద్దినాడు, లోకేష్ నరసింహ ఒంటి పైన కాళ్ళతో తొక్కి లేవకుండా అనగబట్టి ఇష్టం వచ్చినట్లుగా పిడిగుద్దులు గుద్ది చంపెసినారు.

%ూ%-1: బంకాల శివలీల తండ్రి గడ్డం నర్సింహ, వయస్సు: 30 సంవత్సరాలు, ఏ-2 బంకల శశికిరణ్ తండ్రి లేట్, నర్సింహ, వయస్సు: 35 సంవత్సరాలు, ఏ-3: బంకల గంగాధర్ తండ్రి లేట్, నర్సింహ, వయస్సు: 30 సంవత్సరాలు, ఏ-4: బంకల లోకేష్ తండ్రి లేట్ నర్సింహ, వయస్సు: 23 సంవత్సరాలు, ఏ-5: బంకల పెంటమ్మ భర్త లేట్ నర్సింహ, వయస్సు: 64 సంవత్సరాలు నిందితుల నుండి పోలీసు వారు 6 మొబైల్ ఫోన్లు, టాటా టియాగో కార్, పల్సర్ బైకు పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ హత్యకేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, రేవల్లి ఎస్సై, రజిత, హెడ్ కానిస్టేబుళ్లు, నగేష్, చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు, మౌలాన, ఆంజనేయులు, రామకృష్ణ, భూపాల్, మహిళ కానిస్టేబుల్, శుష్మలను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కడతేర్చిన భర్త

మక్తల్, అక్టోబర్ 8 (జనంసాక్షి)

తన భార్య వినోద (28)ను దారుణంగా హత్య చేసిన కేసును ఛేదించి, నిందితుడైన భర్త కృష్ణారెడ్డిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య పత్రికా సమావేశంలో వెల్లడించారు. నిందితుడిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. మక్తల్ మండలం, సత్యవార్ గ్రామానికి చెందిన సబ్బు తిప్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 03న కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడు తన కూతురు వినోదను కత్తితో పొడిచి, గొంతు కోసి హత్య చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఎస్పీ లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్ దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం నిందితుడు కృష్ణారెడ్డికి మద్యానికి బానిసై, ఉద్యోగం లేకపోవడంతో గత కొంతకాలంగా భార్య వినోదను శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. పెద్దలు పంచాయతీ చేసినా అతని తీరు మారలేదు. అంతేకాకుండా, భార్యపై అనుమానం పెంచుకుని వేధించేవాడు. దీంతో వినోద తన కొడుకు లక్ష్మిత్ రెడ్డితో కలిసి పుట్టిల్లు సత్యవార్ గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. భార్యపై అనుమానం, పాత కక్షల కారణంగా విసుగు చెందిన కృష్ణారెడ్డి ఆమెను హత్య చేయాలని పథకం పన్నాడు. ఇందులో భాగంగా, గత నెల 27న హైదరాబాద్‌లోని డీ-మార్ట్‌లో కత్తిని కొనుగోలు చేసి తన స్కూటీలో పెట్టుకుని సత్యవార్ గ్రామానికి చేరుకున్నాడు. ఈ నెల 3న పండుగ భోజనం అనంతరం ఇంటికి తిరిగి వెళుతుండగా కృష్ణారెడ్డి అందరినీ నమ్మించి తన కొడుకును అత్తవారి బండిపై పంపాడు. అందరూ వెళ్లిపోయాక, మార్గమధ్యలో సత్యవార్ గ్రామ శివారులో బండి ఆపి వినోదతో ఫోన్ సంభాషణపై గొడవ పడ్డాడు. వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె కడుపులో మూడుసార్లు పొడిచి, ఆమె అడ్డు పెట్టుకున్న చేతులపై కూడా పొడిచాడు. అనంతరం కింద పడిన ఆమె గొంతు కోసి అక్కడి నుండి స్కూటీలో పరారయ్యాడు. నిందితుడు కర్నూలు వైపు వెళుతున్నాడనే సమాచారంతో పోలీసులు మహబూబ్ నగర్‌లోని భూత్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో కృష్ణారెడ్డి నేరం ఒప్పుకున్నాడు. అతని నుండి హత్యకు ఉపయోగించిన కత్తి,



స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో రాయదుర్గం, పేట్ బషీరాబాద్, కుషాయిగూడ పోలీస్ స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు డీఎస్పీ పేర్కొన్నారు. నేర ప్రవృత్తి, భార్యపై అనుమానమే ఈ దారుణ హత్యకు కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తులో సమర్థ వంతంగా పనిచేసిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మాగనూరు ఎస్సై అశోక్ బాబు, క్రైమ్ స్టాఫ్ సిబ్బందిని డీఎస్పీ నల్లపు లింగయ్య అభినందించారు.

# ఈ ఎన్నికల్లో అయినా కొల్చారంకు జడ్పిటిసి దక్కేనా?

**జడ్పిటిసి ఎన్నికలు మొదలైన నాటి నుండి ప్రధాన పార్టీల నుండి పోటీ చేసే అవకాశం దక్కని కొల్చారం వాసులు.**


**అవకాశం ఇస్తే బిఆర్ఎస్ నుంచి పోటీకి సై అంటున్న ముత్యం ప్రవీణ్.**

జనం సాక్షి /కొల్చారం

మండల వ్యవస్థ ఏర్పాటైన ప్రారంభంలో ఎంపీపీ పదవికి జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో గాని అనంతరం జడ్పిటిసి ఎన్నికకు జరిగిన ఎన్నికల్లో మండల కేంద్రమైన కొల్చారం నుండి ప్రధాన పార్టీల నుండి పోటీ చేసే అవకాశం ఎవరికీ ఇప్పటి



వరకు దక్కలేదు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన పట్లోళ్ల రామచంద్రయ్య కొద్ది కాలం పాటు ఇన్చార్జి మండల అధ్యక్షులుగా పనిచేయడం మినహా మండల కేంద్రమైన కొల్చారం నుండి ఇప్పటివరకు ఎవరు కూడా ఎంపీపీ జడ్పిటిసి సభ్యులుగా పోటీ చేసి ఎన్నికైన సందర్భాలు లేవు. ప్రస్తుతం ప్రకటించిన జడ్పిటిసి ఎన్నికలలో కొల్చారం స్థానం ఓసి జనరల్ గా కేటాయించడంతో కొల్చారం గ్రామంలోని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ముత్యం ప్రవీణ్ పోటీలో నిలబడడానికి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నాడు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి నమ్మిన బంటుగా గుర్తింపు పొందిన ప్రవీణ్ తనకు టికెట్ కేటాయిస్తే కొల్చారం పరిసర గ్రామాల కు చెందిన నాయకులు ప్రజలు యువజన సంఘాల సభ్యులు ప్రజలు తన గెలుపుకు పార్టీలకు అతీతంగా



సహకరిస్తారన్న నమ్మకంతో జడ్పిటిసి సభ్యునిగా పోటీ చేయడానికి టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎంపీపీ జడ్పిటిసి కి జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో కొల్చారం గ్రామానికి చెందిన ఎవరికి ప్రధాన పార్టీల నుండి పోటీ చేసే అవకాశం దక్కలేదు. ఈసారైనా పోటీ చేసే అవకాశం దక్కుతుందో లేదో చూడాలి మరి.

## నీటి సమస్య కోసం రెండు కొత్త బోరు మోటర్ సెట్లను సమకూర్చిన నవీన్ గుప్తా



శివ్వంపేట అక్టోబర్ 8 జనంసాక్షి: మిషన్ భగీరథ పైపులైన్ కాలువలో ఉన్నందున వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన మరమ్మతులకు నోచుకోవడం లేదు. గత పాలకుల నిర్లక్ష్యం మూలాన ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవలసిన బోరు మోటర్లు పైపులైన్లు లేనందున శివంపేట మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తన సొంత నిధులు 80 వేల రూపాయలు వెచ్చించి బురద బాటలో గల బోరుకు 7 న్నరా నూతన మోటారు, పది స్టేజీల పంపు, స్టార్టర్, కేబుల్ వైర్ అన్నీ కొత్తవి ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో గల బోరులో మోటారు , పంపు, కేబుల్ వైరు, స్టార్టర్ పూర్తిగా చెడిపోవడంతో ఎస్సీ కాలనీలో కూడా నూతన (1.5) మోటార్ సెట్, నూతన కేబుల్ వైరు , స్టార్టర్ లను సొంత నిధులతో సమకూర్చడం జరిగింది.నవీన్ గుప్తా సూచనల మేరకు రెండు మోటార్ పంపుసెట్లను పిఎన్జి యువసేన సభ్యులు దగ్గరుండి బుధవారం భిగించారు. శివంపేట గ్రామ ప్రజల నీటి సమస్యను తెలుసుకొని తన సొంత నిధులతో నూతన మోటర్లు సమకూర్చి, నీటి ఇబ్బందిని తీర్చిన పులిమామిడి నవీన్ గుప్తా కు శివంపేట గ్రామ ప్రజలు ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పిఎన్జి యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసి కె.టి దొడ్డి నాయకులు.



గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 8 (జనం సాక్షి) : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కె.టీ దొడ్డి మండల కేంద్రము చెందిన నాయకులు వీరేష్ ,సురేష్ ,జయన్న ,వీరేష్,మారెప్ప ,నరేష్ ,నవీన్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, నాయకులు,యుగంధర్ గౌడ్,కొండయ్య ,జంగిలప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



రాజోలి, అక్టోబర్ 8 (జనంసాక్షి) : భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా సభ్యుడు రమణ అన్నారు. బుధవారం రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో గ్రామస్తులు నిరసన ప్రదర్శన చేపట్టారు. గవాయ్ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో ఖండించి, కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలన్నారు. రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపైనే దాడిగా పరిగణించి, బాధ్యుడైన న్యాయవాదిని తక్షణం ఆ వృత్తి నుంచి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అనిల్, రాజు, కుమార్, రమేష్, దేవసాయం, ప్రభాకర్,సామెల్, యోహాను, దస్తగిరి, గిడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలపై అవాకులు చెవాకులు పేలితే ఖబడ్దార్

**ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ - బాణావత్ శంకర్ నాయక్**

వెల్దండ అక్టోబర్ 08 ( జనంసాక్షి ) : లంబాడీలపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ అన్నారు.బుధవారం మండల కేంద్రం లో ని గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీల మధ్య ఆదివాసుల మధ్య చిచ్చు పెడుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్,సోయం బాబురావు తెల్లం



వెంకట్రావ్ లపై రాజ్యాంగ సంస్థలు చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా కోర్టులో వీరికి శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో గిరిజన నాయకులు కాడు రామ్ నాయక్ పంతులు నాయక్ వెంకట్రాం నాయక్ లక్ష్మణ్ నాయక్ ఝాన్సీ రామ్ నాయక్ నారాయణ నాయక్ శ్రీను నాయక్ జై రామ్ నాయక్ శ్రీను నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించండి

**కాంగ్రెస్ పార్టీకి సీపీఐ నాయకుల విజ్ఞప్తి**

చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 08 : ఇండియా కూటమిలో భాగంగా చేర్యాల ప్రాంతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలను కొన్ని సిపిఐ పార్టీకి కిటాయించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి విజ్ఞప్తి చేశారు. బుధవారం చేర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కష్టజీవుల పార్టీగా చేర్యాల ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ ఉద్యమంతో పాటు గ్రామాల్లో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్ల నిర్మాణం కోసం, అనేక సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ ప్రతి పేదవానికి కూడు గూడు గుడ్డ నినాదంతో గ్రామాల్లో పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని పలు గ్రామాల్లో పోరాటాల నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిందని గుర్తు చేశారు. ఇండియా కూటమిలో ఉన్న సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి సిపిఐ పార్టీ అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. ఆకునూరు సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలతో పాటు ఇతర గ్రామాల్లో తమ పార్టీకి కొన్ని సీట్లు కేటాయించి గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. చేర్యాల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో తమ పార్టీ కార్యకర్తలు, కార్మిక కర్షకులను ఏకం చేసి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్, సిద్ధిరాం భద్రయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, నర్సయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓ విజయ్ కుమార్ కు సిపిఐ నాయకులు సన్మానం



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 08 : చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కే. విజయ్ కుమార్ ను బుధవారం సిపిఐ నాయకులు శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా చేర్యాల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూన్నారని వారి సేవలను గుర్తించి పై అధికారులు మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) గా నియమించినట్లు తెలిపారు. వారు మండల ప్రజలకు మరింత సేవలు అందించి ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. సన్మానించిన వారిలో జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, సిద్ధిరాం భద్రయ్య, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మొండిచింత కాలనీ సమస్యలు తీర్చాలని సీపీఐ(ఎం)ధర్నా




చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 08 : చేర్యాల పట్టణ కేంద్రం లోని శ్రీరామ్ నగర్, మొండి చింత కాలనీలో ఉన్న ప్రజలకు ఆ కాలనీలోనే రేషన్ సరుకులు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ దిలీప్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. గత నలభై సంవత్సరాలుగా మొండిచింత కాలనీ ,శ్రీరామ్ నగర్ కాలనీల ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నార న్నారు, కానీ ఈ రోజు వరకు ఆయా కాలనీలలో కనీస వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయ లేదని ఆయన ఎద్దేవ చేశారు. డీలర్ లేకపోవడంతో కాలనీ ప్రజలంతా ఊర్లోకి నాలుగు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకున్నారని తెలిపారు,ప్రభుత్వాలు మారిన ఈ సమస్య తీరటం లేదని,ఈ రెండు కాలనీలో దాదాపు 80 ఇండ్లు ఉన్నాయని, 100 రేషన్ కార్డు దారులు ఉన్నారని, వారికి రేషన్ డీలర్ ను ఏర్పాటు చేసి కాలనీలోనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని డిమాండు చేశారు. నాయకులు పోలోజు శ్రీహరి, రాళ్లబండి భాస్కర్, ఇప్పకాయల శోభ, కాలనీవాసులు తుమ్మలపల్లి అనిల్ కుమార్, మెర్గోజు రాంప్రసాద్, తేలు నర్సింహులు, చందర్,పొన్నం పరమేష్, చింతల బిక్షపతి,శ్రీశైలం, అంబదాసు, క్రిష్ణ, భాస్కర్, ముత్తిలింగం, అశోక్, రాములు, రవి, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేయాలి

**ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక సంస్థల ఎన్నికలో బుద్ధి చెప్పాలి.**

**కాంగ్రెస్ బాకీ కార్డుతో ఇంటింటికి వెళ్లి అవగాహనా కల్పించండి.**

**నల్లమల్ల పులిబిడ్డ నే చెప్పుకునే రేవంత్ ఉమ్మడి మహబూబ్ నగర్ చేసింది ఎం లేదు.**

**నీకు పాలమూరు మీద ప్రేమ ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయి.**

**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్.**

కల్వకుర్తి అక్టోబర్ 08(జనం సాక్షి) కల్వకుర్తి మండలం కేంద్రంలో మున్సిపాలిటీ అధ్యక్షులు మధు మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి అని కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించాలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బాకీ పడ్డ హామీలను కాంగ్రెస్ బాకీ కార్డు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి కార్యకర్తలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల ముందు హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మాట మార్చిందని వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి 22 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అన్నారు. ప్రజల కష్టాలు పట్టించుకోని, అబద్ధాలతో అధికారంలో కూర్చున్న వాళ్లను ఇప్పుడు ప్రజలే నిలదీయాలి అని తెలిపారు.



ఎన్నికలకు ముందు అమలు కానీ ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని 22 నెలలు గడుస్తున్నా ఒక్క పథకమూ సక్రమంగా నెరవేర్చకుండా వాటి ఊసే ఎత్తకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని అడ్డగోలు హామీలతో, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కరికి ఎంత బాకీ ఉందో చెప్ప డానికి ఈ కాంగ్రెస్ బాకీ కార్డు బ్రహ్మాస్త్రంలా పని చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సత్యం కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి, కల్వకుర్తి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, వెంకటయ్య గౌడ్ బానే శ్రీధర్, మనోహర్ రెడ్డి, ముత్యాల రమేష్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సంజపూర్ శివ, అఖిల్, చారకొండ, నాయకులు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవాని ఆలయంలో ముగిసిన నవరాత్రి వేడుకలు

నారాయణపేట (జనం సాక్షి):నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలోని అంబాభవాని ఆలయంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారికి ప్రత్యేకపూజలు, కుంకుమార్చన నిర్వహించడంతో నవరా త్రి వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కె సమాజ్ జాజాపూర్ సమాజం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## తండాలో నాటు సారా స్వాధీనం కేసు నమోదు

లింగాల (జనం సాక్షి) : లింగాల మండల పరిధిలోని గ్రామాలలో సమాచారం మేరకు యం.సి తండా గ్రామంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన పోడేండ్ల నాగమ్మ అనే మహిళ తన కిరాణం షాపులో తనిఖీలు నిర్వహించగా ఆమె షాపులో మొత్తం 12 లీటర్ల నాటు సారా ఉన్నది. అట్టి నాటు సారాను స్వాధీన పరచుకుని ఆమెపై కేసు నమోదు చేసినాము అని ఎస్సై తెలిపినారు.

## కూలి యాదప్ప మృతి గ్రామంలో విషాదఛాయలు

నారాయణపేట (జనం సాక్షి): నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన కావలి యాదప్ప బొంబాయి కి వలస కార్మికుడిగా వెళ్లి అక్కడ మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తూ కుటుం బాన్ని పోషించే వాడు. కూతురుకు ఆరోగ్యం కోసం అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో చూయించి బాగు చేయించుకున్నాడు. పనిచేస్తూ జరిగిన ప్రమాదంలో మృతి చెందడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులకు 5 లక్షల భీమా చెక్కు పంపిణీ

గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 8 (జనం సాక్షి): రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులకు ఐదు లక్షల భీమా చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు. జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుల్ శ్రావణి గత సంవత్సరం సెప్టెంబర్ నెల లో రోడ్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబానికి 5,00,000/- రూపాయల చెక్ ను బుధవారము జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆమె తల్లి దండ్రులకు అందజేశారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నుండి గతంలోనే పది లక్షలు రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వగా,ప్రస్తుతం చీఫ్ ఆఫీస్ వెల్ఫేర్ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ లో భాగంగా, శ్రావణి తల్లిదండ్రులు ఇంద్రమ్మ, ఈశ్వరయ్యలకు 5 లక్షల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ సహాయం వారి కుటుంబానికి కొంత భరోసానిస్తుందనీ, జిల్లా పోలీస్ శాఖ తరఫున శ్రావణి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.సతీష్ కుమార్,ఆఫీస్ సూపరెడెంట్ బి.నాగమణి, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళాశాలను తనిఖీ చేసిన వనపర్తి డిఐఈఓ ఎర్ర అంజయ్య

శ్రీరంగాపూర్ అక్టోబర్ 8 (జనం సాక్షి ) శ్రీరంగాపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లు టీచింగ్ డైరీలు, అన్ని ఆఫీస్ రికార్డులు పరిశీలించారు. అనంతరం కళాశాల లెక్చరర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుకు నాణ్యమైన విద్య,ఇన్నోవేటివ్ ఆలోచనలతో విద్యా బోధన చెయ్యాలని. మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ.జె. మోజెస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో డి ఆర్ డి ఓ వనపర్తి జిల్లా ఉమాదేవి గారు మరియు డి ఐ ఈ ఓ ఎర్ర అంజయ్య మాట్లాడుతూ గ్రామాల్లో స్నేహ గ్రూపుల ద్వారా విద్యార్థులు చదువుతో పాటు వివిధ ఇన్నోవేటివ్ ఆలోచనతో స్టార్టప్ లు ప్రారంభించాలని. వివిధ అంశాలలలో నైపుణ్యం పొందాలని. చిన్న చిన్న వ్యాపార సంస్థలు నెలకోల్పలని చెప్పారు. విద్యార్థులు మీ మీ జీవితంలో మంచి లక్ష్యాన్ని పెట్టుకొని చదవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఇ. జె. మోజెస్, గారు హైదరాబాద్ ఏ ఎల్ఈఏపీ సంస్థ ప్రతినిధులు. మాధవి గారు,ఖాసీం గారు, కళాశాల లెక్చరర్స్. నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు




## బాల కార్మికులను పాఠశాలలో చేర్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 8(జనం సాక్షి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా ధరూర్ మండలం పరిధిలో పొలాలలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను గుర్తించి, సంబంధిత పాఠశాలలో చేర్పించారు. అలాగే పాతపాలెం లోని పొలంలో పనిచేస్తున్న ఒక బాల కార్మికుడిని డ్రాపౌట్ గుర్తించి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందించబడుతున్న మధ్యాన్న భోజనంలో ఆహార నాణ్యత, విద్యార్థులకు మెనూ ప్రకారం ఫాలో కావాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెల్సుకున్నారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ మాట్లాడుతూ, బాలల శ్రమ నేరంగా మాత్రమే కాకుండా, వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అంశం. ప్రతి ఒక్కరూ దీనిపై చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్, బి.శ్రీనివాసులు,డి. లక్ష్మణ స్వామి,చైల్డ్ వెల్ఫేర్ అధికారులు జయన్న, సురేష్ పాల్గొన్నారు.

## నిప్పంటించుకొని మహిళ ఆత్మహత్య

రేవల్లి, అక్టోబర్ 08 (జనంసాక్షి) : ఏదుల మండల కేంద్రానికి చెందిన కాతోజు గీత వయస్సు 32 సంవత్సరాలు, ఏదుల గ్రామానికి చెందిన రామాచారితో 15 సంవత్సరాల క్రితం వివాహమైనది. వారికి ఒక కూతురు, కుమారుడు కలరు. తేదీ 7-10-2025 రోజు మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో గీత తన భర్త రామాచారితో గొడవ పడి క్షణికావేశంలో ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకొని టర్పెంట్ ఆయిల్ పోసుకొని నిప్పంటించుకుంది. అట్టి మంటలకు తాళలేక తనే ఇంట్లో నుండి గడియ తీసుకొని బయటికి రాగా, భర్త రామాచారి చుట్టుపక్కల వారు మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం 4:45 గంటల సమయంలో మృతి చెందింది. గీత అన్న నరసింహ చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే పరిగెత్త వలసిందే

**పేరుకే దేశయపల్లి బస్టాండు లోపలికి రాణి ఆర్టీసీ బస్సులు**

**నడి రోడ్డుపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న**

**తాండూర్ మహబూబ్ నగర్ డిపో ఆర్టీసీ బస్సులు**


**తీవ్రఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ప్రయాణికులు**



మహమ్మదాబాద్ అక్టోబర్ 8 (జనంసాక్షి ) : తాండూర్ పరిగి మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్సులలో నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. దేశాయిపల్లి బస్టాండు లోపలికి బస్సులు రావాలంటే బస్సు డ్రైవర్లు వెనుకడుగు వేస్తున్నారు. విద్యార్థులు ప్రయాణికులు నడి రోడ్డుపై ఆపిన బస్సు ఎక్కాలంటే ప్రయాణికులు పరిగెత్తి ఎక్కవలసి వస్తుంది. మహబూబ్ నగర్ తాండూర్ డిపోమేనేజర్ నిర్లక్ష్యంతోనే బస్సులు బస్టాండ్ లోపలికి రాకపోవడం జరుగుతుంది. బస్టాండు లోపలికి పోనీ బస్సు డ్రైవర్లపై డిపోమేనేజర్లు చర్యలు తీసుకొని బస్సులు నడుపుతున్న డ్రైవర్లకు బస్టాండ్ లోనే ప్రయాణికులని ఎక్కించుకోవాలని. డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని, ప్రయాణికులు కోరారు.

## అవకాశం ఇవ్వండి -అభివృద్ధి చేసి చూపిస్తా

**- ఎంపీటీసీ బరిలో మాదారం మంజుల శ్రీనివాస్ గౌడ్**



ఉర్కొండ అక్టోబర్ 8, ( జనం సాక్షి ) : తనకు జకినాలపల్లి ఎంపీటీసీగా గెలిపిస్తే జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో జకినాలపల్లి ఇప్పపహాడ్ గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని మాదారం మంజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఇప్పపాడు గ్రామానికి చెందిన మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు మాదారం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రిజర్వేషన్లలో భాగంగా జకినాలపల్లి ఎంపీటీసీ ని బీసీ కి కేటాయించడంతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆశీర్వాదంతో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుల, కార్యకర్తల సహకారంతో ఎంపీటీసీ బరిలో పోటీ చేస్తున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. అందరూ ఆశీర్వదించి ఎంపీటీసీగా గెలిపిస్తే అన్ని విధాలుగా ఇరు గ్రామాలను, తండాలను అందరి సమన్వయంతో అభివృద్ధి చేస్తానని నా గెలుపుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చిన్నారి విహానకు అంతిమ వీడ్కోలు

రేవల్లి, అక్టోబర్ 08 (జనంసాక్షి) ఏదుల మండల కేంద్రానికి చెందిన దళిత నాయకులు, డీలర్ కీ,,శే, గోవింద్ మనుమరాలు కోడిగంటి రంజిత్ కుమార్తె కోడిగంటి విహాన మైటో కాండ్రియాల్ అనే వ్యాధితో బాధపడుతూ స్వర్గస్తులైనారు. దళిత సంఘ నాయకులు పాల్గొని చిన్నారి విహానకు కన్నీటి అంతిమ వీడ్కోలు పలికారు. ఇట్టి కార్యక్రమానికి హాజరై కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ నివాళులు అర్పించిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు, పాపులు, కొత్తపల్లి కుమార్ పాల్గొన్నారు.